# 45వ వస్తుసేవల పన్ను మండలి సమావేశం
# - విధాన నిర్ణయాలు, విశేషాలు

కేంద్ర ఆర్థిక మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి నిర్మల సీతా రామన్ అధ్యక్షతన 2021, సెప్టెంబర్ 17న లక్నో లో వస్తు సేవల పన్ను మండలి – జీఎస్టీ కౌన్సిల్ 45వ సమావేశం జరిగింది. అనేక ఇతర సూచ నలతో పాటు, జీఎస్టీ నిబంధనలూ విధానాల్లో మార్పులూ, వివిధ వస్తువులు సేవల పై జీఎస్టీ సుంకానికి సంబంధించి మండలి కొన్ని కీలక సిఫారుసులను చేసింది. హైదారాబాద్ CGST జోన్ సదరు సిఫార్సులను సాధారణ పౌరులకు సులభంగా అర్థమయ్యే రీతిలో తెలుగులోకి అనువదించి, చిరు పుస్తక రూపంలో ప్రచురిస్తున్నది.

# ముందు మాట

పరోక్ష పన్నులను ఏకీకృతం చేస్తూ, "ఒకే దేశం ఒకే పన్ను" నినాదం ద్వారా వస్తు సేవల పన్ను విధానాన్ని నాలుగు సంవత్సరాల క్రితం అమలుచేయడం జరిగింది. ఈ వస్తు సేవల పన్ను చట్టం సరళీకృత వాణిజ్య విధానం మరియు ప్రతిభావంతమైన పన్ను చెల్లింపు విధానాన్నిఅందించే క్రమంలో దిగ్విజయంగా నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకోవటం ఎంతో ఆనందదాయకం.

క్రొత్త చట్టాన్ని, సంబంధిత నిబంధనలను సులభమయిన రీతిలో వ్యాపార వేత్తలు, పన్ను చెల్లింపు దారులు, మరియు సామాన్య ప్రజల వద్దకు చేరవేయటంలో హైదరబాద్ కేంద్ర పన్నుల జోన్ మొదటి నుండి చాలా చొరవతో ముందుకు సాగుతుంది. "ఔట్ రీచ్" కార్యక్రమాల ద్వారానూ, "జిల్లా జిల్లాలో జి ఎస్ టి" వంటి విధాన రూప కల్పనలోనూ, ఈ వే బిల్ పై తెలుగులో పుస్తకాన్ని అందించటంలోనూ మరియూ తెలుగులో FAQs ను అందించటం ద్వారానూ, హైదరబాద్ జోన్ పన్ను చెల్లింపు దారులకు దగ్గర అవుతూ, మొదటి నుండి వారి సందేహ నివృత్తికై స్నేహ పూర్వక చేయూత అందిస్తుంది.

ఇప్పుడు అదే తరహాలో, 45 వ జాతీయ మండలి (Goods and Service Tax Council) సిఫార్సులను, వాటి అమలులో వెలువరించిన నోటిఫికేషన్లు, సర్క్యులర్లను స్థానిక భాషలో సరళ పద్ధతిలో పన్ను చెల్లింపు దారులకు చేరవేయాలనే సంకల్పంతో, ఈ చిరు పుస్తకాన్ని తీసుకురావటం జరిగింది. మా ఈ ప్రయత్నం ద్వారా, జి ఎస్ టి పన్ను చెల్లింపుకు సంబంధించిన తాజా నిబంధనలు మరియు సూచనలు అతి తక్కువ సమయంలో పన్ను చెల్లింపు దారులకు చేరతాయని భావిస్తున్నాను.

ఈ బృహత్ ప్రయత్నంలో భాగస్వాములైన శ్రీ ఎం.ఆర్.ఆర్.రెడ్డి, సికింద్రాబాద్ జి ఎస్ టి కమిషనర్, శ్రీ వసుధా ప్రసాద్ రావు, అడిషనల్ కమిషనర్, సికింద్రాబాద్ జి ఎస్ టి కమిషనరేట్, శ్రీమతి ఎన్. ప్రియాంక, జాయింట్ కమిషనర్, ఆడిట్ 2 కమిషనరేట్, మరియు ఇతర అధికారులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

శ్రీమతి శివనాగ కుమారి,
చీఫ్ కమిషనర్,
సి జి ఎస్ టి హైదరాబాద్ జోన్.
సెప్టెంబర్, 2021

## I. వివిధ వస్తువులు సేవలపై జీఎస్టీ సుంకాన్ని గురించిన సిఫార్సులు

### A. జీఎస్టీ పన్నుల్లో మినహాయింపుల రూపంలో కోవిడ్19 సహాయక చర్యలు

*1. కోవిడ్19 చికిత్సలో వినియోగించే క్రింది మందులపై ప్రస్తుతం (2021, సెప్టెంబర్ 30 వరుకు) ఉన్న జీఎస్టీ సుంకాల తగ్గింపు 2021, డిసెంబర్ 31 వరుకూ కొనసాగింపు. మందుల వివరాలు :*

- ఆంఫోటెరిసిన్ బీ (Amphotericin B) – nil
- రెమ్డిసివర్ (Remdesivir) – 5%
- టోసిలీజుమాబ్ (Tocilizumab) – nil
- హెపారిన్ వంటి రక్తం గడ్డ కట్టకుండా నిరోధించే ఔషధాలు (Anticoagulants like Heparin) – 5%

*2. 2021, డిసెంబర్ 31 వరుకు కోవిడ్19 చికిత్సలో వాడే ఇతర మందులపై జీఎస్టీ సుంకాలను 5% వరుకు తగ్గింపు*

- ఇటోలీజుమాబ్ (Itolizumab)
- పోసాకోనజోల్ ( Posaconazole)
- ఇన్ఫ్లిక్సిమాబ్ (Infliximab)
- ఫేవీపిరావిర్ (Favipiravir)
- కాసిరివిమాబ్, ఇమ్డేవిమాబ్ (Casirivimab & Imdevimab)
- 2డీఆక్సీ డీగ్లూకోజ్ (2DeoxyDGlucose)
- బామ్లానివిమాబ్, ఎటెసెవిమాబ్ (Bamlanivimab & Etesevimab)

## B. వస్తువులకు సంబంధించి జీఎస్టీ సుంకాల్లో మార్పుల గురించి ముఖ్యమైన సిఫార్సులు (ఇతరత్రా నిర్ణయించనంతవరకు, 1.10.2021 నుండి అమలులోకి)

| క్రమ సంఖ్య | వివరణ | ప్రస్తుతరేటు | మారిన రేటు |
|---|---|---|---|
| జీఎస్టీ సుంకాల్లో మార్పులు | | | |
| 1. | వికలాంగులు వినియోగించే వాహనాలలో వాడే రెట్రో ఫిట్మెంట్ కిట్లు | అనువర్తించే రేటు | 5% |
| 2. | ఐ.సీ.డీ.ఎస్. వంటి పథకాల కొరకు ఫోర్టిఫైడ్ (బలవర్ధక) బియ్యపు గింజలు | 18% | 5% |
| 3. | క్యాన్సర్ చికిత్స కొరకు వాడే మందు కేట్రూడా | 12% | 5% |
| 4. | సాధారణ డీజిల్ లో కలిపేందుకు చమురు కంపెనీలకు సరఫరా చేసే బయోడీజిల్ (జీవ ఇంధనం) పంపిణీ | 12% | 5% |
| 5. | ఇనుము, రాగి, అల్యూమినియం, జింక్ వంటి లోహాల ముడి ఖనిజాలు,కాన్సన్ట్రేట్లు | 5% | 18% |
| 6. | నిర్ధారించబడిన పునర్వినియోగ ఇంధన సాధనాలు, విడిభాగాలు | 5% | 12% |
| 7. | కాగితాలతో చేయబడిన కార్టన్స్, బాక్సులు, సంచులు, డబ్బాలు, వగైరా | 12%/18% | 18% |
| 8. | పాలీయూరెథీన్లు మరియు ఇతర ప్లాస్టిక్ల వ్యర్థాలు | 5% | 18% |
| 9. | అన్ని రకాల పెన్నులు | 12%/18% | 18% |
| 10. | 86వ అధ్యాయానికి చెందిన రైల్వే విడిభాగాలు, రైలుబళ్ళు, ఇతర సామగ్రి | 12% | 18% |
| 11. | కాగితాలతో చేయబడిన ఇతరత్రా వస్తువులు, ఉదాహరణకు కార్డులు, కేటలాగులు, ముద్రిత సామగ్రి తదితరాలు (టారిఫ్ 49వ అధ్యాయం) | 12% | 18% |
| 12. | వ్యక్తిగత వినియోగానికై వాడే దిగువ మందుల దిగుమతి పై IGST<br>● జోల్గెన్స్మా(Zolgensma)– వెన్నుపూసను దెబ్బతీసే స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ వ్యాధికి<br>● విల్టెప్సో(Viltepso) – డుషెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీ కోసం | | |

| | | | |
|---|---|---|---|
| | ● కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ, ఔషధ మంత్రిత్వ శాఖలు సిఫారసు చేసే మస్క్యులర్ అట్రోఫీ మందులు | 12% | Nil |
| 13. | భారత్ బంగ్లాదేశ్ సరిహద్దు మార్కెట్లలో పంపిణీ అయ్యే వస్తూత్పత్తులకు IGST మినహాయింపు | రేటు | Nil |
| 14. | చేప ఆహార తయారీ సమయంలో అనూహ్యంగా వెలువడే వ్యర్థాలు – చేప నూనె మినహా | Nil | (1.7.2017 30.9.2019 మధ్య కాలంలో) |

## C. వస్తూత్పత్తులపై జీఎస్టీ పన్నుల్లో ఇతర మార్పులు

1. రివర్స్ ఛార్జ్ విధానం పరిధిలోకి చేర్చబడ్డ మెంథా ఆయిల్ క్రయవిక్రయాల నిబంధనలననుసరించి, నమోదు చేసుకొనని అమ్మకందార్ల నుండి అందుకున్న మెంథా ఆయిల్ కు కొనుగోలుదార్లే పన్ను చెల్లించవలసి ఉంటుంది. ఇకపై మెంథా ఆయిల్ ఎగుమతులను, హామీ పత్రం – LUT, మరియు తదనంతర ITC రిఫండ్లతో మాత్రమే అనుమతించబడును.

2. 2022 ఆగస్టు ఒకటవ తేదీ నుండీ, 20 లక్షల రూపాయల లోపు అమ్మకం ఉన్న ఇసుక బట్టీలు ప్రత్యేక సంయోజన పథకం కిందికి తేబడతాయి. పథకం ప్రకారం, ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ ITC లేకుండా ఉన్న ఇటుకలపై 6% జీఎస్టీ వసూలు చేయబడుతుంది. అదే ITC తీసుకున్నట్లయితే, ఇటుకలపై 12% జీఎస్టీ వసూలు చేయబడుతుంది.

## D. పాదరక్షలు, జౌళి రంగాల్లో ఇన్వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్ లో దిద్దుబాటు

మునుపు జరిగిన జీఎస్టీ సమావేశంలో జరిగిన చర్చలకనుగుణంగా పాదరక్షలు, జౌళి రంగాల్లో ఇన్వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్ లో దిద్దుబాటు. అప్పటికి వాయిదా పడ్డ జీఎస్టీ రేట్లలో మార్పు అంశం 01.01.2022 నుండి అమల్లోకి రానుంది.

E. ఇటీవల కేరళ హైకోర్టు జారీ చేసిన ఆదేశాలననుసరించి కొన్ని పెట్రో ఉత్పత్తులను జీఎస్టీ పరిధి లోనికి తెచ్చే అంశం జీఎస్టీ మండలి పరిశీలన కొరకు ఉంచబడింది. చర్చల అనంతరం, ప్రస్తుత దశలో అటువంటి ప్రతిపాదనకు ఆమోదం తెలుపడం సరికాదని మండలి అభిప్రాయపడింది.

F. సేవల పై సుంకం, మినహాయింపు పరిధులకు సంబంధించి జీఎస్టీలో ముఖ్యమైన మార్పులు [ఇతరత్రా నిర్ణయించనంతవరకు,1.10.2021 నుండి అమలులోకి]

| క్రమ సంఖ్య | వివరణ | ప్రస్తుత రేటు | మారిన రేటు |
|---|---|---|---|
| 1. | సముద్ర వాయుమార్గాల్లో సరుకుల రవాణాకు సంబంధించి భారతదేశం నుండి ఎగుమతుల పై జీఎస్టీ మినహాయింపులు 30.09.2022 వరుకు పొడిగింపు | – | Nil |
| 2. | వస్తువులను చేరవేసే వాహనాలపై ఫీజు చెల్లింపు అనంతరం జాతీయ పర్మిట్ల క్రింద సేవలు | 18% | Nil |
| 3. | నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఖర్చులో 75% ప్రభుత్వం భరించిన సందర్భాలు [ప్రస్తుతం ప్రభుత్వం 100% ఖర్చు భరిస్తేనే ఈ మినహాయింపు వర్తిస్తోంది]. | 18% | Nil |
| 4. | AFC ఆసియా మహిళల ఫుట్బాల్ కప్‌కు సంబంధించిన సేవలు | 18% | Nil |
| 5. | లైసెన్స్ సేవలు / ఒరిజినల్ చిత్రాలు,ధ్వని ముద్రణలు రేడియో టెలివిజన్ కార్యక్రమాల ప్రసార హక్కులు [లైసెన్స్ సేవలు, పంపిణీల్లో సామ్యం తెచ్చేందుకు] | 12% | 18% |
| 6. | ప్రచురణకర్తల ద్వారా అందిన రికార్డెడ్ మీడియా ముద్రణ, పునర్ముద్రణ సేవలు (చిత్రాలు/డిజిటల్ మీడియా నుండి కలర్ చిత్రాల ప్రింటింగ్ తో సమానత కోసం) | 12% | 18% |
| 7. | భారతీయ రైల్వే లకు IRFC సంస్థ అందించే రవాణా వాహనాల లీజు పై జిఎస్టి మినహాయింపు తీసివేయడమైనది | | |
| 8. | ఈ కామర్స్ ఆపరేటర్లు అందించే ఈ క్రింది సేవలకు ఇకపై పన్ను చెల్లించవలసి ఉంటుంది : (i) ఎటువంటి మోటారు వాహనాల ద్వారానైనా ప్రయాణికుల చేరవేత [2022, జనవరి ఒకటవ తేదీ నుండి అమలు] (ii) రెస్టారెంట్ సేవలు, కొద్ది మినహాయింపులతో. [2022, జనవరి ఒకటవ తేదీ నుండి అమలు] | | |
| 9. | లీజు వస్తువుల దిగుమతికి సంబంధించి IGST మినహాయింపులకు కొన్ని సౌకర్యాలను కల్పించనున్నారు, తద్వారా: (i) లీజు ముగిసిన/రద్దయిన సందర్భాల్లో, మరియు (ii) SEZ ల్లో ఉన్న కౌలుదారు ఫార్వర్డ్ చార్జీ కింద జీఎస్టీ సొమ్మును చెల్లించినా, భారత దేశంలో ఆ లీజుని మరొకరికి ఇచ్చినా, జీఎస్టీ మినహాయింపు సౌకర్యం కొనసాగుతుంది. | | |

## G. వస్తువులపై జీఎస్టీ రేట్లకు సంబంధించి స్పష్టత

1. 14వ అధ్యాయం లో పేర్కొన్న విధంగా, ఎటువంటి చేరికలు లేని స్వచ్ఛమైన హెన్నా( గోరింటాకు) పొడి పై 5% మేర జీఎస్టీ పన్ను వర్తిస్తుంది.

2. HSN కోడ్ 2303 పరిధి లోని బ్రూవర్స్ స్పెన్ట్ గ్రెయిన్ (BSG), డ్రైడ్ డిస్టిలర్స్ గ్రెయిన్స్ విత్ సాల్యుబుల్ రెసిడ్యూస్ [DDGS], ఇతర రకాలైన అవ శేషాలపై 5% జీఎస్టీ పన్ను వర్తిస్తుంది

3. 3822 కింద పేర్కొనబడ్డ ప్రయోగశాలల పరీక్షాపదార్థాలు, వస్తువులపై 12% జీఎస్టీ పన్ను వర్తిస్తుంది

4. 2106 జాబితా లోని సువాసనభరిత తీపి సుపారీ, పరిమళ ద్రవ్యాలతో కూడి, కోటింగ్ కల ఇలాచీ పై 18% జీఎస్టీ పన్ను వర్తిస్తుంది

5. కార్బొనేటెడ్ పళ్ల రసాలు, పళ్ల రసాలు సమ్మిళితమైన కార్బొనేటెడ్ పానీయాల పై 28 % జీఎస్టీ పన్ను వర్తిస్తుంది, అదనంగా 12% సెస్ చెల్లించవలసి ఉంటుంది. జీఎస్టీ రేట్ల జాబితాలో ఈ విషయం ప్రత్యేకంగా పేర్కొనబ డుతోంది.

6. 1209 జాబితా ప్రకారం, వాడకానికి అతీతంగా చింత గింజలపై ఇప్పటి వరుకూ ఎటువంటి పన్నులు లేవు, ఐతే ఇకపై నాటడానికి వినియోగిం

చేందుకు మినహా ఇతరత్రా వాడకంపై 5% జీఎస్టీ పన్ను వర్తిస్తుంది ( 1.10.2021 నుండి అమలు). నాటేందుకు వాడే చింతగింజల పై పూర్వం లాగే ఎటువంటి పన్ను ఉండబోదు.

7. UPS సిస్టంలు, ఇన్వర్టర్ తో పాటూ అమ్మే ఎక్స్టర్నల్ బాటరీలపై (లిథియం – అయాన్ తరహా మినహా) 28% మేర జీఎస్టీ పన్ను వర్తించనుండగా, UPS సిస్టంలు, ఇన్వర్టర్ల పై 18% మేర జీఎస్టీ పన్ను చెల్లించాలి.

8. ప్రత్యేకమైన పునర్వినియోగ ఇంధన ప్రాజెక్టులపై వస్తు సేవలకు సంబంధించి, వరుసగా వస్తువులు సేవల జీఎస్టి 70:30 నిష్పత్తిలో చెల్లించవచ్చు. చెల్లింపు కాలం 1.7.2017 నుండి 31.12.2018. ఇదేవిధంగా గా జనవరి ఒకటి 2019 రోజున కానీ, అటు తరువాత కాలానికి వర్తిస్తుందని సిఫార్సు చేయ బడింది.

9. ఫైబర్ డ్రమ్ముల విషయంలో నిర్ధారిత జీఎస్టి రేటు గురించి స్పష్టత కొరవ డడంతో, గతంలో 12 శాతం జీఎస్టీ రేటుతో జరిపిన సప్లైలను క్రమబద్ధీక రించారు. ఇకపై కారుగేటెడ్/ నాన్ కారుగేటెడ్ సహా అన్ని పేపర్, పేపర్ బోర్డ్ కంటైనర్లు పై ఒకే రకంగా 18 శాతం జీఎస్టి వర్తిస్తుంది.

10. తాజా పళ్ళు డ్రై ఫ్రూట్లు, నట్ల మధ్య గల అంతరం పై స్పష్టత నిస్తూ తాజా పళ్ళ పై 0%, డ్రై ఫ్రూట్ లపై ఐదు శాతం, ఎండబెట్టిన నట్ల పై 12 శాతం జీఎస్టీ వర్తింపజేయనున్నారు.

11. 3006 జాబితాలోని ఔషధ సామగ్రి పై జీఎస్టి రేటు 18% కాక, 12 శాతంగా ఉంటుందని స్పష్టతనిచ్చారు.

12. దిగుమతుల పై డైరెక్టర్ జనరల్ ఆఫ్ హైడ్రోకార్బన్స్ అందించే ఎసెన్షియాలిటీ పత్రాన్ని చూపితే సరిపోతుంది. రాష్ట్రాల మధ్య సరుకు బదిలీ అయిన ప్రతిసారీ సర్టిఫికెట్ తీసుకోవాల్సిన అవసరం లేదు.

## H. సేవలపై జీఎస్టీ రేట్ల గురించి స్పష్టత

1. కేంద్ర పథకం, 'వికలాంగ విద్యార్థులకు ఉపకారవేతన పథకం' ద్వారా ఎన్జీవోలు, కోచింగ్ సెంటర్లు అందించే శిక్షణ సేవలకు జీఎస్టీ నుండి మినహాయింపు.

2. రెస్టారెంట్ సేవల కింద క్లౌడ్ కిచెన్‌లు, సెంట్రల్ కిచెన్లలో అందించే సేవలు పై 5% జీఎస్టీ

3. తినేందుకు సిద్ధంగా ఉన్న ఐస్ క్రీమ్ ను అమ్మే ఐస్ క్రీమ్ పార్లర్లు, సదరు అమ్మకాలపై 18 శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది

4. టోల్ ప్లాజాల వద్ద ఓవర్ లోడింగ్ చార్జీలు ప్రత్యేకంగా వసూలు చేయరు. ఆ సరికే టోల్ కట్టినందుకు ఈ సౌకర్యం

5. రాష్ట్ర ప్రభుత్వ రోడ్డురవాణా సంస్థలు, స్థానిక అధికార సంస్థలు అద్దెకు తీసుకునే వాహనాల('అద్దె వాహనాలు') క్రింద జివిస్టి మినహాయింపు.

6. 01.07.2017 నుండి ఖనిజ అన్వేషణ మైనింగ్ హక్కులు వంటి సేవలపై 18 శాతం జివిస్టి

7. అమ్యూజ్మెంట్ రైడ్లు కల అమ్యూజ్మెంట్ పార్క్ల్లో ప్రవేశం కొరకు 18% జిఎస్టి చెల్లించాల్సి ఉంటుంది. ఇటువంటి చోట్ల క్యాసినో లు కూడా ఉన్నప్పుడు మాత్రమే ప్రవేశానికి 28 శాతం జిఎస్టి చెల్లించాల్సి ఉంటుంది.

8. మద్యం ఆహార ఉత్పత్తుల కిందికి రాదు. అందువలన ఆహారం ఆహార ఉత్ప త్తులకు సంబంధించి జాబ్ వర్క్ సేవలు, తదితర సేవలపై ఉన్న 5% జిఎస్టి మద్యం తయారీకి వర్తించదు.

II. నష్ట పరిహారం అంశంలో జూన్ 2022 నుండి ఏప్రిల్ 2026 వరకు గల కాలంలో నష్టపరిహార పన్నుల ద్వారా రాబట్టే సొమ్ము, 202021, 202122 మధ్య కాలంలో తీసుకున్న అప్పులు రుణాలు తీర్చడంలో ఖర్చై పోగలదని మండలి దృష్టికి తీసుకువెళ్లడం అయినది. ఈ నేపథ్యంలో వివిధ కమిటీలు/వే దికలు అందించిన సూచనలను సలహాలను మండలి ముందు ఉంచారు. మండలి దానిపై సుదీర్ఘంగా చర్చించింది.

ముఖ్యమైన రంగాల్లో ఇన్వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్ దిద్దుబాటు అంశాన్ని పరిశీలిం చేందుకు మంత్రుల బృందం ఏర్పాటు చేయాలని జీఎస్టీ మండలి నిర్ణ యించింది; జిఎస్టి ఆదాయం పెంపు హేతుబద్ధీకరించేందుకు జీఎస్టీ రేట్లు మినహాయింపులను సమీక్షించాలని నిర్ణయించింది. అంతేకాక,ఈవే బిల్లు వ్యవస్థలు, ఈఇన్వాయిస్లు, ఫాస్టాగ్ డేటా పనితీరును సమీక్షించేందుకు, మెరుగుదల, అమలు విషయాల్లో సాంకేతికత వినియోగం వంటి అంశాలను చర్చించేందుకు రాష్ట్రాలు, కేంద్రం మధ్య సమాచార మార్పిడి, సమీకృత సహకార కార్యాచరణ వంటివి చర్చించేందుకు, వాటిని అమలు చేసేందుకు కూడా మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

## III. జీఎస్టీ చట్టాలు విధివిధానాలకు సంబంధించి సిఫార్సులు

I. వాణిజ్యం మెరుగుదల కోసం చర్యలు :

1. GST ITC04 దరఖాస్తు కోసం అవసరమైన నిబంధనల్లో సడలింపు

45(3) నిబంధన కింద FORM GST ITC04 దరఖాస్తు పూరించేందుకు కొన్ని నిబంధనలను సడలించారు. అవి ఇలా ఉన్నాయి.

a. మునుపటి ఏడు సగటు వార్షిక టర్నోవర్ 5 కోట్లకు పైబడిన పన్ను చెల్లింపు దారులకు ITC04 ఫారాన్ని ఆరు నెలలకి ఒకసారి ఫైల్ చేయవలసి ఉంటుంది.

b. మునుపటి ఏడు సగటు వార్షిక టర్నోవర్ 5 కోట్ల వరుకు ఉన్న పన్ను చెల్లింపుదారులు ITC04 ఫారాన్ని ఏడాదికి ఒకసారి ఫైల్ చూపవలసి ఉంటుంది.

2. నికర క్యాష్ లయబిలిటీ పై మాత్రమే వడ్డీ చెల్లించాలన్న మండలి పూర్వ నిర్ణయం దృష్ట్యా, సెక్షన్ 50(3) కింద CGST చట్టాన్ని అనంతర కాలంలో ( 01.07.2017 నుండి అమలయ్యేలా) సవరించారు.

ఆ ప్రకారం, ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ సౌకర్యాన్ని తీసుకుని, వినియోగించుకుంటే మాత్రమే పన్ను చెల్లింపుదారులకు వడ్డీ ఇవ్వవలసి ఉంటుంది. కేవలం ఐటిసి సౌకర్యాన్ని తీసుకుంటే ఎటువంటి వడ్డీ చెల్లింపులు ఉండవు. అదేవిధంగా 01.07.2017 నుండి అమలయ్యేలా "ఐటిసి సౌకర్యం, వినియోగం" అనర్హత కేసుల్లో ఇంట్రెస్ట్ ను 18 శాతం మేర వసూలు చేయాలని కూడా నిర్ణయించారు.

3. CGST IGST చిట్టాలో వినియోగించబడని మిగులు సొమ్మును వ్యక్తుల (వేర్వేరు రాష్ట్రల్లో ఉన్నప్పటికీ ఒకే పాన్ ను కలిగి ఉన్న)ఖాతాల్లోకి బదిలీకి, కొన్ని సురక్షిత పద్ధతుల ద్వారా, రిఫండ్ ప్రక్రియ ప్రసక్తి లేకుండా చేసేందుకు అనుమతులు ఇవ్వబడ్డాయి.

4. అస్పష్టతలు తొలగింపు, చట్టపరమైన వివాదాలకు తావులేని విధంగా వివిధ అంశాలలో స్పష్టతనిచ్చేందుకు, పన్ను చెల్లింపుదారులకు లబ్ధి కొరకు కొన్ని సర్క్యులర్లు జారీ చేయబడ్డాయి. అవి:

a. "మధ్యవర్తిత్వ సేవలు లేదా ఇంటర్మీడియరీ సేవల గురించి స్పష్టీకరణ" :

b. సేవల ఎగుమతులు కు సంబంధించి ఐ జి ఎస్ టి 2017 చట్టం సెక్షన్ 2 (6) లోని ఐదవ సూత్రం, ప్రత్యేక వ్యక్తి గురించిన నిర్ధారణ కు సంబంధించి నిర్వచన స్పష్టీకరణ. భారతదేశం కంపెనీ చట్టాలు 2013 క్రింద అధికారికంగా గుర్తించబడ్డ వ్యక్తి, ఇతర దేశాల్లో ఇదేవిధంగా గుర్తించబడిన వ్యక్తులు చట్ట పరంగా వేర్వేరు విధాలుగా గుర్తించబడ్డారు. అయితే వారు ఐ జి ఎస్ టి 2017 చట్టం సెక్షన్ 2, సబ్ సెక్షన్ (6)లోని (v) వ సూత్రం కింద నిరోధించ బడజాలరు.

## C. కొన్ని జిఎస్టి అంశాల గురించిన స్పష్టీకరణ:

i. 01.01.2021 నుండి అమలయ్యే విధంగా, CGST 2017 చట్టం, సెక్షన్ 16(4) కొరకు తత్సంబందిత ఆర్థిక సంవత్సరం గురించి, చలానా లో ఉన్న తేదీని కాక, డెబిట్ నోట్ లేదా ఖర్చు పత్రం జారీ చేయబడ్డ తేదీనే పరిగణ నలోకి తీసుకోనున్నారు.

ii. 48(4)నిబంధనకి అనుగుణంగా పంపిణీదారు రసీదును తీసుకున్న పక్షంలో, పన్ను రసీదు నకలును వెంట పెట్టుకోనవసరం లేదు.

iii. ఎగుమతి సుంకం వర్తించే వస్తువులపై ఎగుమతి సమయంలో అట్టి ఎగుమతి సుంకం వసూలు చేయబడ్డప్పుడు మాత్రమే, అవి CGST చట్టం, 2017 లోని 54(3) కింద విధించబడే నిబంధన పరిధిలోకి వచ్చి రిఫండ్ జారీ కాబడదు.

5. CGST/IGST చట్టం 77(1) సెక్షన్, IGST చట్టం 19(1) లలో పేర్కొన్న విధంగా దోషపూరిత చెల్లింపులకు సంబంధించి టాక్స్ రిఫండ్ అర్జీ దాఖలు, తత్సంబంధిత సమయ పరిమితులు, విధి విధానాలలోని అస్పష్టత తొలిగింపు వంటి అంశాలను CGST నిబంధనలు, 2017 లో చేర్చనున్నారు.

## J. GST సక్రమ అమలు కొరకు క్రమబద్ధీకరణ చర్యలు

1. రిఫండ్ క్లెయిమ్లు దాఖలు, నమోదు ప్రక్రియ రద్దు,ఉపసంహరణ వంటి వాటి కోసం ఆధార్ ధృవీకరణను అనివార్యం చేయడం.

2. Form GSTR1 దరఖాస్తులు ఆలస్యంగా అందిన సందర్భాల్లో అపరాధ రుసుము స్వతః సిద్ధంగా జరిగేటట్లు, FORM GSTR 3B ద్వారా తదుపరి ఓపెన్ రిటర్న్ ద్వారా స్వీకరించేట్లు మార్పులు

3. జీఎస్టీ లో నమోదు చేసి, సదరు పాన్ తో అనుసంధానమైన బ్యాంకు ఖాతాలో మాత్రమే రిఫండ్ సొమ్మును జమ చేయడం.

4. CGST నిబంధనలు, 59(6) లో చేయబోవు మార్పులు 01.01.2022 నుండి అమలవుతాయి. సవరణల ప్రకారం నమోదు అయిన వ్యక్తి క్రితం నెల FORM GSTR 3B ద్వారా రిటర్న్ లను చెల్లించని పక్షంలో, FORM GSTR 1 దాఖలు చేసేందుకు అనర్హులౌతారు.

5. FORM GSTR 1 IFF లో రసీదులు, డెబిట్ నోట్లకు సంబంధించిన వివరాలు పొందుపరచి, FORM GSTR 2B ద్వారా పంపిణీదారు తెలియచేస్తే మాత్రమే రసీదులు, డెబిట్ నోట్లకు సంబంధించి ITC లబ్ధిని పొందే వీలు ఉండేలా సవరణలు.

## K. జీఎస్టీ మండలి యాక్టు, రూల్స్‌లోని కొన్ని నియమ నిబంధనావళికి కొన్ని సవరణలు సైతం చేపట్టాలని సూచించింది.

గమనిక: ఈ ప్రకటనలో జీఎస్టీ మండలి కీలక సిఫారుసులను, నిర్ణయాలను సంబంధిత వర్గాలకు సులభంగా అర్థమయ్యే రీతిలో సరళమైన భాషలో అందించడం జరిగింది. ఇవే విషయాలను సంబంధిత పత్రికా ప్రకటనలు, ఆదేశాలు,సర్క్యులర్లు, చట్ట సవరణల ద్వారా వెల్లడించినప్పుడు మాత్రమే వాటికి చట్టబద్ధత కలుగుతుందని గమనించగలరు.